
# అభినందన

చెన్ను సుశీలాలక్ష్మమ్మ



“అనంతా.... అనంతా...” అరుస్తూ హడావుడిగా, లోపలికొస్తున్న భర్తను, వింతగా చూసింది అనంతలక్ష్మి.

“అదేవిటండీ.... నేనిక్కడే కూర్చునున్నాను.... అరుస్తూ అలా వెళ్లారేవిటి?”

అప్పుడు చూశాడు ఆనందరావు భార్యని... ఓహ్... నువ్విక్కడే వున్నావా? ఎండలోంచి వచ్చిన మూలాన... కళ్లు మసగ్గా ఉండి నువ్వు కనిపించలేదు. అనంతా.... ఈ విషయం విన్నావా... దార్లో..... దుర్గారావు కనిపించి చెప్పాడు....” ఎంబ్రాయిడరీ చేస్తున్న పిల్లో కవర్ ఓ పక్కన పెట్టి... ఏవిటన్నట్టు చూసింది అనంతలక్ష్మి.

ఆనందరావు వచ్చి భార్య పక్కన కూచున్నాడు. “నాల్గు రోజుల క్రితం, పిక్నిక్ వెళ్లిన జమున్ని ఎవరో రౌడీ వెధవలు, రేప్ చేశారట....” ఆ మాటతో, నిశ్చేష్టగా వుండిపోయింది అనంత.

“ఆడ పిల్లలంతా.... గోల్కొండ పిక్నిక్కని వెళ్లార్ట. అక్కడ ప్రకృతి దృశ్యాలకు ఈ పిల్ల పరవశించి పోయి ఒళ్ళు మర్చిపోయి, అందరికీ దూరంగా వెళ్లిందట.... అది అదనుగా చూసుకుని, నలుగురు కుర్రాళ్లు ఆ అమ్మాయికి మత్తు మందు వాసన చూపించి అత్యాచారం జరిపి వెళ్లిపోయార్ట. పిల్లలంతా తిరిగి బైల్దేరే సమయానికి, జమున కనిపించక అంతా వెదికితే.... ఈ పిల్ల స్పృహ లేకుండా కనిపిస్తే వాళ్లు కంగారుగా ఆ పిల్లని తీసుకెళ్లి ఆస్పత్రిలో జాయిన్ చేశారంట ‘క్లోరోఫాం వాసన చూపించినందువల్లే జమున అలా స్పృహ లేకుండా ఉందని, ఆమె రేప్ చెయ్యబడిందని, డాక్టరు చెప్పారట....

చాలా బాధపడిపోయింది అనంత. “అయ్యయ్యో.... ఎంత దారుణం జరిగిపోయిందండి..... వియ్యంకుడు, వియ్యపురాలు ఎంత కుమిలిపోతున్నారో.... కోడలు ఎంత డీలా పడిపోయిందో.... ఏవండీ.... నాలుగ్గంటలకు ట్రైనుందిగదా.... మనం వెంటనే బైల్దేరి వెళ్లి చూసొద్దామంది....”

కోపంగా చూశాడు ఆనందరావు.... “ఎక్కడికీ, బైల్దేరి వెళ్లేది? నీగ్గాని మతి చలించిందా ఏం? వియ్యంకుడు, వియ్యపురాలు... కోడలు అంటూ వరసలు, బంధుత్వాలు కలిపేస్తున్నావు... ఆ మాటలు స్పృహలో ఉండే అంటున్నావా?”

[illegible]యింది అనంత.... అదేంటండీ ఎందుకలా అంటున్నారు? తాంబూలాలు పుచ్చుకుంటే.... పగం పెళ్లి జరిగిపోయినట్టేగదా.... వాళ్లు మనకు వియ్యాలవారు కాకుండా పోతారా? జమున మన కోడలు గాదా?"

"చాల్చాల్లే ఆపు నీ వాగుడు. తాంబూలాలు తీసుకుంటే, మాత్రం.... ఇప్పుడు ఆ పిల్లను మనకోడలుగా ఎలా అంగీకరిస్తాం? తెలిసీ ఆ పిల్లని మనబ్బాయికి కట్టబెట్టడమంత మూర్ఖత్వం మరోటుంటుందా? వాళ్లతో, వియ్యమంది మనపరువు, ప్రతిష్ఠలు మంటగలిపెయ్యమంటావా? చస్తే నేనా పనికి అంగీకరించను...."

"ఏవండీ... మరీ అన్యాయంగా మాట్లాడకండి. జరిగిందాన్లో జమునకేం ప్రమేయం ఉందని, మీరిలా చిందులేస్తున్నారు? ఎవరో పశువులు చేసిన పనికి ఈ పిల్లని తప్పుబట్టి శిక్షిస్తానంటున్నారా?"

"తప్పుపట్టక.... జరిగిందానికి ఆ పిల్లని పొగుడుతూ సభ ఏర్పాటు చేసి, సన్మానం చెయ్యమంటావా? ఆడపిల్లకి శీలం ఎంత అవసరమో.... అదెంత విలువైనదో... దాన్ని కోల్పోడం ఎంత నీచమైందో, నీకు మాత్రం తెలీదా? ఎవరో చేస్తే మట్టుకు..... మలినమైంది ఈ పిల్ల శరీరం. అలాంటి కళంకం వున్న దాన్ని.... పరువు మర్యాద గల వాళ్లెవరూ, కోడలిగా అంగీకరించరు...."

భర్త మూర్ఖత్వానికి, అనంతలో.... కోపం తారా స్థాయికి చేరింది.... "ఎందుకంగీకరించరు... నేనంగీకరిస్తాను. నేనే గాదు.... మానవత్వం ఉన్న మనుషులెవరైనా సరే అంగీకరించి తీరతారు. ఆడపిల్ల తన ఇష్ట పూర్వకంగా, పెడదోవ పడితే.... ఆమెను తప్పు పట్టొచ్చు. కాని... ఆమెకేమాత్రం సంబంధం లేకుండా.... అతి దారుణంగా.... వంచనకు గురైతే.... ఆ పిల్లను దోషిగా మాట్లాడితే మాత్రం నేను సహించను. మీకు అంతగా పౌరుషం వుంటే... ఆ పిల్లను పాడు చేసిన బాస్టర్డ్స్‌ని పట్టుకుని, వాళ్లకు తగిన శిక్ష పడేలా చెయ్యండి...."

"చాల్లే ఆపింక నీ ఉపన్యాసం" ఇదేవన్నా సినిమా అనుకున్నావా? నిజ జీవితంలో.... శీలం కోల్పోయిన అమ్మాయిని పెళ్లాట్టానికి పౌరుషం ఉన్న ఏ మగాడూ, ముందుకు రాడు. ఆదర్శం అంటూ చేసుకున్నా.... ఏ చచ్చు వెధవా సుఖంగా ఆ పిల్లతో కాపురం చెయ్యలేడు. ఐనా.... మనబ్బాయి విషయంలో..... నీకేమిటి భరోసా? వాడు నా రక్తం పంచుకు పుట్టాడు. ఛస్తే ఇలాంటి పరువు తక్కువ పనికి సిద్ధపడి ఆ పిల్లను పెళ్లాట్టానికి ససేమిరా ఒప్పుకోడు..."

## పాయసం పద్యాలు

### ఇంటి దొంగలు!

ప్రజల ఓట్ల కోసం ప్యారడీలు
జిమ్మిక్కులు, ట్రిక్కులు, గారడీలు
ప్రజలెప్పటిలాగే పిచ్చివాళ్ళు
వాళ్ల మాత్రం ఎప్పటికీ మంత్రగాళ్ళు!

దేశాన్ని దోచుకొనే వైట్ కాలర్లు,
చీడ పురుగులు నేడు షావుకార్లు,
వాళ్ళెవరో తెలుసు దేశానికి
వదిలేస్తే వాళ్ళే రేపటి రజాకార్లు!

డెమోక్రసీని పెట్టుకొని అడ్డం
దోపిడీలు చేస్తున్నారు 'నిజ్జం'
బోనులో నిలబెట్టకపోతే జనం
కట్టుబానిస అవుతుంది 'స్వరాజ్యం'!


-పాయసం సుబ్రహ్మణ్యమహర్షి

"వాడిలో.... నా రక్తం కూడా ప్రవహిస్తోంది.... ఆ సంగతి, మర్చిపోకండి. వాడు నేను చెప్పినట్టు వింటాడు. ఎలాంటి పరిస్థితుల్లోనూ...... నేను జమునకు అన్యాయం జరగనివ్వను. పదిహేను రోజుల్లో పెట్టుకున్న ముహూర్తానికే... మన జయబాబుతో.... జమున మెళ్లో మూడు ముళ్లు వేయిస్తాను....." పంతంగా అంది అనంత.

ఆనందరావులో కూడా పట్టుదల పెరిగిపోయింది... ఆడ దానివి నీకే అంత పంతం వుంటే... నాకు వుండదనుకుంటున్నావా? ఈ పెళ్లి ఎలా జరుగుతుందో నేనూ చూస్తాను. నేనేం అంత గాజులు తొడుక్కుని కూచోలేదిక్కడ..... ఓహో నీ ప్లాను అర్థమైందిలే.... నూతిలో దూకి చస్తాను.... ఉరేసుకు ఛస్తాను అని ఆ అమాయకుడ్ని బెదరకొట్టేసి, వాడి మనసు విరిచి..... మెడలొంచి పెళ్లి పీటల మీద కూచోబెడదా మనుకుంటున్నావుగదూ? నీ ఎత్తుగడ నాకు అర్థమైందిలే. కాని అనంతా, ఇదిగో ఇప్పుడే చెబుతున్నాను.... నువ్వు ఏదో రకంగా ఆ పిల్ల మెళ్లో మనవాడి చేత్తో తాళి కట్టించినా... అది మూణ్ణాళ్ల ముచ్చటగా చెయ్యకపోతే చూడు.... వాళ్లిద్దరికీ మనస్పర్థలు సృష్టించి..... మనవాడితో విడాకులిప్పించి.... వచ్చిందార్నే ఆ పిల్లను పుట్టింటికి తోలక పోతే.... నా పేరు ఆనందరావే గాదు...."

"ప్లీజ్ మీరలా మాట్లాడకండి. నేను విని జీర్ణించుకోలేకపోతున్నాను. ఒకసారి ఎంగేజ్‌మెంటు జరిగి పెళ్లి ఆగిపోయిన పిల్లను.... అందులోనూ శీలం కోల్పోయిందన్న ముద్ర పడ్డ పిల్లను పెళ్లాడే సంస్కారవంతులు అరుదుగా వుంటారు. ఆ పిల్ల స్థితిలో... మనమ్మాయే ఉంటే మనకెంత బాధగా వుంటుందో.... ఎలా జరిగితే బావుంటుందని ఆశిస్తామో..... ఒక్కసారి ఆలోచించండి. ఇంకా మీరు పట్టిన కుందేటికి మూడే కాళ్లని మూర్ఖంగా భీష్మించుక్కూచుంటే మాత్రం నేను చేసేదేం లేదు. కాని, ఆ పిల్ల బతుకు మాత్రం అన్యాయం కానీను. జయబాబు మంచి మనసున్నవాడు. వాడు తప్పక నా మాట వింటాడనే నమ్మకం నాకుంది. వినని పక్షంలో వాడు నా కొడుకే కాదనుకుంటాను. మానవత్వం వున్న వారైతే మంచి మనసుతో మీరు నన్నర్థం చేసుకోండి. ఎవరైనా నోటికొచ్చినట్టు పేలినా.... వాళ్లకు సరైన సమాధానం చెప్పి వాళ్ల నోళ్లు శాశ్వతంగా మూయించండి...." భర్తకు నచ్చచెప్పాలని శతవిధాలా ప్రయత్నిస్తోంది అనంత.

భార్య చెప్పే కొద్దీ ఆనందరావు మరీ బిగుసుకు పోయి కూచున్నాడు. ఇంక ఆఖరికి అనంత సహనం కోల్పోయింది. "ఏంటీ



# అంకిత అదృష్టం

అంకిత హీరోయిన్‌గా నటించిన 'ధనలక్ష్మీ ఐలవ్ యూ' చిత్రం ఆశించినంతగా ఆడకపోయినప్పటికీ అంకితకు ఛాన్స్‌ల కొరత లేదు. ప్రస్తుతం అంకిత ఐదు చిత్రాల్లో నటిస్తోంది. అంకిత నటించిన మరో చిత్రం ప్రేమలో పావనీ కల్యాణ్ చిత్రం విడుదలకు రెడీగా ఉంది. ఈ చిత్రం హిట్ అయితే అంకిత తెలుగులో సుస్థిర సంపాదించుకోవచ్చనే ఆశతో ఉంది.



ఇందాకట్నుండీ మెల్లగా మాట్లాడుతూంటే.... చెట్టెక్కి కూచుంటున్నారు? ఏం.... శీలం అనేది ఆడదానికే గాదు.... మగాడికీ వుండాలి గదా.... ఆ లెక్కన, నేను మీకు ఎప్పుడో విడాకులిచ్చి వుండాల్సింది... ఎందుకలా ఏం తెలీని అమాయక చక్రవర్తిలా చూస్తారు? మన పెళ్లి కాని క్రితం మీరు వెలగబెట్టిన భాగోతం నాకు తెలీదనుకుంటున్నారా? అదే సార్... మీరు కాలేజిలో చదివే రోజుల్లో ఓ అమ్మాయితో సినిమాలకు షికార్లకు తిరగడం.... ఆమెకు నెల తప్పడం.... పెళ్లి ప్రసక్తి వచ్చేసరికి మీ వాళ్లు కులం గోత్రం... పరువు మర్యాద అంటూ ఆమె పెద్దల్ని బెదిరించడం.... అంగబలం అర్థబలం వున్న మీ వాళ్ల దాటికి వాళ్లు నిలబడలేక.... ఆ అమ్మాయిని తీస్కొని ఎటో వెళ్లిపోవడం... ఇవన్నీ నాకు తెలీదనుకున్నారా? ఆ లెక్కన చూస్తే మీరు కూడా పెళ్లికి ముందే శీలం కోల్పోయారు. అప్పుడు నేను మిమ్మల్ని వదిలేసి మీకు విడాకులిచ్చెయ్యాల్సిందే గదా... ఆసలు అప్పుడు చెయ్యలేకపోయినా.... ఇప్పుడు చెయ్యగలను... ఏంటీ.... దానికి మీరు సిద్ధమేనా?''

ఆనందరావు వెర్రి మొహం వేసుకుండి పోయాడు. హత్య చేస్తూ పోలీసులకు పట్టుబడి పోయిన హంతకుల్లా వుందతని పరిస్థితి. ముందు నుయ్యి వెనుక గొయ్యిలా.... తేలుకుట్టిన దొంగలాగ ఉందతనిస్థితి. జమున మాటలా ఉంచి.... ఈ వయసులో ప్రాణంగా ప్రేమించిన భార్యను దూరం చేసుకోడానికి సిద్ధంగా లేడతను. వెంటనే భార్యతో కలసి వియ్యాలవారింటికి ప్రయాణమయ్యాడు.

ఆటో దిగి లోనికొస్తున్న వియ్యంకుడు, వియ్యపురాల్ని చూసి ఆశ్చర్యంతో..... తబ్బిబ్బైపోయారు జమున తల్లిదండ్రులు అవధాని... అనసూయ. వెంటనే వాళ్లొచ్చిన కారణం ఊహించుకుని బెంబేలు పడిపోయారు. మనసు చిక్క బట్టుకుని, అవధాని వియ్యాలవార్ని లోనికి ఆహ్వానించి తీసుకెళ్లాడు కాని..... దుఃఖం ఆపుకోలేని అనసూయ మాత్రం వంట గదిలోకి పోయి.... కుమిలి పోతోంది.

అక్కడికొచ్చిన అవధాని భార్యను కోప్పడ్డాడు... అవతల వాళ్లు వచ్చి కూచునుంటే.... నువ్విక్కడ కూచుని ఏడుస్తున్నావా? వాళ్లు వెళ్లాక తీరిగ్గా ఏడ ఒచ్చుగాని.... ముందలా వచ్చి వాళ్లని పలకరించు..... "ఊ పైకిలే. ఇంటికొచ్చిన వాళ్లనలా వదిలెయ్యడం మర్యాద అనిపించుకోదు.... పద....''

భర్త కేక లెయ్యడంతో... లేచి.... కళ్లు తుడుచు కుంటూ ఇవతల కొచ్చింది అనసూయ. అనంత లక్ష్మి ముందు పలకరించింది. "ఏవండీ వదిన గారూ.... బావున్నారా? అయ్యో అదేంటండీ మీ కళ్లు అలా వాచి పోయి వున్నాయి? సరి పోయిందండి... ఇరవై నాలుగ్గంటలూ బాధపడుతూ, కూచుంటున్నారా? వదినగారూ మీరే ఇలా వుంటే ఇంక జమున ఎలా వుంటుందండి? ఏదీ... మా

# అంతా అబద్ధం

ప్రీతీజింతా, అమీర్‌ఖాన్‌లు రహస్యంగా వివాహం చేసుకున్నారనే వార్తలు బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నాయి. కానీ ప్రీతీజింతా మాత్రం వీటిని కొట్టిపారేస్తోంది. నేను హీరోల ఫ్యామిలీ లైఫ్‌కు నిప్పంటించడం కంటే, నాకు నేను నిప్పు అంటించుకొని చావడానికి సిద్ధపడతాను అంటోంది. ఇంతకుముందు సంజయ్‌దత్ ఇంటికి నిప్పంటించి అతని భార్యని, అజయ్‌దేవగన్‌తో వెలగబెట్టిన ప్రేమాయణం మర్చిపోయిన ప్రీతీజింతా ఇప్పుడు మహాపతివ్రతలాగా వీర లెవెల్లో స్టేట్‌మెంట్స్ ఇచ్చేస్తోంది. ఇంతకీ ఈ విషయం గురించి అమీర్ మాత్రం నోరు మెదపడంలేదు.

కోడలు కనిపించదే? ఇంట్లో లేదా?''

ఆమె మాటలకు షాక్ తిన్నట్లైనారు అవధాని, అనసూయ "కోడలు... ఏవంటున్నారండీ వదినగారూ... నేను సరిగా విన్నానా... లేదా?'' సందేహం తీరక అడిగింది అనసూయ.

"అదేంటి వదినగారూ... ఏంతగా మాట్లాడుతున్నారు? మీ అమ్మాయి.... మా కోడలే గదా.... లేక... మీరు మనసు మార్చుకున్నారా?''

"ఎంత మాటన్నారు వదిన గారూ.... జరిగిన ఘోరం తెలిసి.... మీ సంబంధం వదులుకుంటున్నామన్న కబురు మీ నుండి వస్తుందని.... గుండెలరచేత్తో పట్టుకుని.... రోజులు లెక్క పెట్టుకుంటున్నాము. ఇంతలోకి, మీరాక మమ్మల్ని అయోమయంలో పడేసింది. కాని, మీరింత మంచి మనసున్నవారని, నా బిడ్డని మీకడుపులో దాచుకునేంత, దైవ స్వరూపులని...'' ఆమె మాటల్ని పూర్తి చెయ్యనివ్వలేదు అనంత.

"అయ్యయ్యో.... అంతంత పెద్ద మాట లెందుకు వాడతారు? తాంబూలాలు మార్చుకున్న నాటి నుండీ.... జమున మా కోడలయ్యింది. జమున నా బిడ్డలాంటిది... బిడ్డకేదన్నా జరిగితే..... ఆమెనోదార్చవలసిన బాధ్యత మాకు లేదంటారా? ఏదీ జమున ఎక్కడుంది? గదిలో వుందా?'' చనువుగా లేచి అటు నడిచింది అనంత. ఆమెననుసరించి వెళ్లింది అనసూయ.

ఆనందరావు రెండు చేతులూ పట్టుకుని... కళ్ల కద్దుకున్నాడు అవధాని.... "బావగారూ... మీ మంచి తనాన్ని మాటల్లో వర్ణించలేము. ఇది కలా.... నిజమా అనిపిస్తోంది. మీ లాంటి మానవత్వం వున్న సంస్కారులుండ బట్టే... ఈ దేశం ఇలా నడుస్తోంది.... నా చర్మంతో....



# మహిళా దృక్పథాన్ని ఆవిష్కరించిన యుద్ధం - శాంతి

పౌరాణిక, చారిత్రక కాలం నుంచి వర్తమానం వరకు స్త్రీ అవమానిత, అణచివేత ఘట్టాలను, యుద్ధాల వలన మహిళలకు జరిగే నష్టాలను కళ్ళకు కట్టినట్లు చూపించటంలో సఫలీకృతులయ్యారు నర్తకీమణులు. నెల్లూరు టౌనుహాలులో సింహపురి సంస్కృతి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నృత్యరూపకం సింహపురి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నది.

"దాహార్తుల, అన్నార్తుల, వస్త్రహీన, మానార్తుల ఆర్తనాద ప్రతిధ్వనులు పరిభ్రమించు, అవనితలం" ఇదో స్త్రీ వాద రచయిత్రి మెదడు మొదల్లో విరిసిన రచన. యుద్ధోన్మాద పరిస్థితి దేశంలో నెలకొని ఉన్న సమయంలో సింహపురి పట్టణంలో తొలిసారిగా స్త్రీని ప్రధానపాత్రగా తీసుకొని ఓల్గా విరించిన యుద్ధము - శాంతి నృత్యరూపకాన్ని ప్రజల ముందు ఆవిష్కరించారు. నృత్యాభినయంలో అతిరథ మహారథులైన ఇందుమతి, డా॥జ్వాలా, శ్రీకళ, జ్యోతిరెడ్డి, సుధా బెనర్జీ, ప్రత్యూష, రమణి, నివేదిత నాయర్, నిర్మల శ్రీనివాస్, అస్మితతో కూడిన బృందం నృత్యాభినయం పలువురిని సంచలనరీతిలో మంత్రముగ్ధులను చేసింది.

ధరణీతలం నారీ జనం, నడుమనున్న సంబంధపు సారాంశం కావాలిప్పుడు, దాచేస్తే దాగని సత్యం" అంటూ ప్రబోధిస్తూ ప్రేక్షకులను కన్నులార్పకుండా వీక్షించేలా దృష్టి మరల్చకుండా స్త్రీ సమస్యను అవగతం చేసుకొనేలా కొనసాగే తీరును సింహపురి హృదయ ఫలకాలపై సుస్థిర స్థానాన్ని వేయగలిగింది. సంప్రదాయ సంగీత నృత్యరూపాలకు ఆధునిక బాష్యం చెప్పి, అరుదైన భావాల సమ్మేళనంతో సాగే నృత్యరూపకాన్ని ఆద్యంతం హర్షణీయమైనదిగా అలరించారు.


"యుద్ధం - శాంతి" నృత్యరూపకంలో ఓ దృశ్యం

సంప్రదాయ శాస్త్రీయ నృత్యాలలో సమకాలీన పరిస్థితులను మేళవించి యదార్థ రూపం తీసుకొచ్చిన ఈ నృత్యపు ప్రయోగం. సరికొత్త ప్రయోగంగా నిలుస్తుంది. యుద్ధాలకు మూలకారణం స్త్రీలే అని పితృస్వామ్య వ్యవస్థ వేసిన ముద్ర కేవలం అపవాదు మాత్రమే అంటూ అలనాటి సీత, ద్రౌపది, మాధవి (యయాతి కుమార్తె) శూర్పణఖ పాత్రల ద్వారా చూపించారు. పురుష యుద్ధ ప్రభావం విషాద మాలికా తోరణం. అనాదిగా స్త్రీ శరీరం పితృస్వామ్య సంఘర్షణ రంగస్థలం అనే "అస్త్రాలు" ప్రేక్షకుల మనసుల్లో బలంగా నాటుకునేలా చేసాయి. ఆ తరువాత ప్రజాస్వామ్యం, లౌకికత్వం ఎంత బూటకమో తెలియచేసారు. ఇది షితోన్మాద మృత్యుహేల. ఇది హింసాత్మక పరాకాష్ట అంటూ నేటి ప్రజాప్రతినిధుల దోపిడీలను, స్వార్ధపూరిత రాజకీయాలను ఎద్దేవా చేసారు. రణమారణ హోమాలకు స్వస్తి చెప్పి మమతానురాగాలకు స్వాగతం చెబుదామనే సందేశంతో ముగించారు. నాట్యతారలు ఒకరికొకరు పోటీపడి నాట్యం చేయటం బ్యాలే రచనకు వన్నె తెచ్చింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ నృత్య విభాగ ఆచార్యుడు, నృత్య భూషణ్ శ్రీ. భాగవతుల సేతురామ్ నృత్యాభినయకర్తగా వ్యవహరించిన ఈ రూపం ఇప్పటికే లండన్, సింగపూర్, అమెరికాలలో ప్రదర్శనలిచ్చి, ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో బుడిబుడి నడకల స్థాయిని చేపట్టింది. పరుగుల పరువంలోకి అనతికాలంలోనే చేరుకునే ఈ నృత్యహేల ఓ మహత్తర దృశ్యకావ్యంగా నిలుస్తుందనటంలో ఎలాంటి అనుమానం లేదు.

**-ఈతకోట సుబ్బారావు**

---

చెప్పులు కుట్టిచ్చినా... మీ ఋణం తీర్చుకోలేను..." అవధాని కళ్లు రెండూ నీటితో, నిండుకున్నాయి.

అవధాని మాటలకు ఇబ్బందిగా ఫీలవ్వసాగాడు ఆనందరావు. అతని మాటలు ఆనందరావు మనసు మీద సూటిగా దెబ్బ కొడుతున్నాయి. అతని మాటలు పచ్చి వెలక్కాయలా.... ఆనందరావు గొంతు కడ్డం పడ్డాయి. వాళ్ల కృతజ్ఞతలకు.... అనంత లక్ష్మి అర్హురాలని నోరు విప్పి చెప్పడానికి ఆనందరావుకి అహం అడ్డొచ్చింది.

* * *

అనంత, ఆనందరావు ఇంటికి చేరే సరికి.... జయబాబు ఆటో దిగుతూ కనిపించాడు. "ఎక్కడి నుండమ్మా వస్తున్నారు?" కొడుక్కి అంతా వివరించి చెప్పింది అనంత.

"అమ్మా.... ఈ వార్త నేనూ పేపర్లో చదివాను. అక్కడి సర్కిల్ ఇన్స్పెక్టర్ నా ఫ్రెండే. వాడికి విషయమంతా వివరించి..... ఆరాస్కెల్స్‌ని ఎలాగైనా పట్టుకోమని రిక్వెస్టు చేశాను. డ్యూటీనే ప్రాణంగా భావించే వాడు.... ఎలాగైతేనేం ఆ దుష్ట చతుష్టయాన్ని పట్టుకోగలిగాడు. మళ్లీ తిరిగి ఈ జన్మకి మరే ఆడపిల్ల జోలికీ పోకుండా మంచి ట్రీట్ మెంట్ ఇస్తానన్నాడు వాళ్లకు. అమ్మా.... నేను ఓసారి జమున దగ్గరకెళ్లి.... తనకి ధైర్యం చెప్పి వస్తానమ్మా..."

కొడుకు మాటలు, వీనుల విందుగా వినిపించాయి అనంతలక్ష్మికి అయోమయంలో పడేశాయి ఆనందరావుని.

"చూశారా.... నా పెంపకం ఎలాంట 'దనుకున్నారు... మంచి ఎరువు వేసి, సక్రమమైన పద్ధతిలో పెంచిన మొక్క.... సత్ఫలితాల్నిచ్చినట్టే.... నా బిడ్డకు చిన్నప్పట్నుండీ సంస్కారాన్ని ఉగ్గుపాలతో... రంగరించి పోశానండీ... ఎలాంటి చీడపీడల్లైనా తట్టుకుని ఏపుగా పెరిగిన మొక్కలాంటి వాడండీ... నా కొడుకు." కన్న కొడుకును.... కళ్ల నిండుగా చూసుకుంటూ గర్వంగా చెప్పింది అనంతలక్ష్మి.